
క్లుప్తంగా

వైభవంగా పోతురాజుస్వామి విగ్రహ ప్రతిష్ఠ


కొలువుతీరిన పోతురాజు స్వామి వారు

మండపేట: ద్వారపూడి గ్రామంలో గని పోతురాజు స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠాపన గురువారం వైభవంగా జరిగింది. గ్రామంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని పోతురాజు స్వామి వారి ఆలయాన్ని గ్రామస్తులు పునః నిర్మించి, ఆలయంలో స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం వ్యవస్థాపకుడు ఎస్ఎస్ కనకరాజు గురుస్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఆలయ అర్చకుడు సత్యవాడ వెంకటరమణశర్మ సారథ్యంలో హోమం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు ఐదు వేల మందికి అన్నప్రసాద వితరణ చేసినట్టు ఆలయ కమిటీ సభ్యుడు అడబాల బాబ్జి తెలిపారు. ద్వారపూడి నుంచే కాకుండా పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, ప్రసాదాన్ని స్వీకరించారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి


కాజులూరులో మీ సేవ నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

కాజులూరు: మీ సేవ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎంపీడీఓ జె.రాంబాబు అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఎంపీడీఓ మండల గ్రామాల్లోని మీ సేవ నిర్వాహకులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మీ సేవ నిర్వాహకులు ప్రతి నిర్వహణకు వినియోగదారులకు బిల్లులు ఇవ్వాలన్నారు. అదే విధంగా హై సెక్యూరిటీ ఫారంలను ప్రభుత్వం కొత్తవి విడుదల చేసిందని వాటిని వినియోగించాలన్నారు. కాలం చెల్లిన పాత హై సెక్యూరిటీ ఫారంలను వినియోగించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏఓ నాగేశ్వరశర్మ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బోధించాలి


విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ నాగరాజు

కె.గంగవరం: ప్రణాళికాబద్ధంగా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులువుగా విద్య బోధించాలని ఎంఈఓ ఎ.నాగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక కె.గంగవరం ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. తొలుత పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు పౌష్టికాహారం రుచిగా, శుభ్రంగా విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్య లేకుండా చూడండి

మండపేట: నియోజకవర్గంలో లో వోల్టేజి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన ఆ శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని 43 గ్రామాల్లోనూ వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి 24 గంటలూ సరఫరా ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా అధికారులు వేగుళ్లకు వివరించారు. జనవరి నాటికి నియోజకవర్గంలో ఎక్కడా లోఓల్టేజీ సమస్యలు లేకుండా కొత్త ట్రాన్స్‌ఫార్మ ర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. సమావేశంలో డీఈ రత్నాలరావు, ఏడీఈలు మురళీమోహన్, శ్రీధర్, ఏఈలు ముని, రవికుమార్, సాంబశివరావు, ఈశ్వరరావు, సురేష్, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకులు

రాజోలు: వేగంగా ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. గురువారం సోంపల్లి పుష్కరఘాట్‌కు సమీపాన ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో రాజోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరుకి చెందిన కె.బాబి తీవ్రంగా గాయపడ్డాడు. పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి గ్రామానికి చెందిన పితాని వరుణ్ ఎడమ చెయ్యి విరిగిపోయింది.

నీటి సంఘాల ఎన్నికకు సన్నద్ధం

- విడుదలైన ప్రకటన
- క్లస్టర్ పరిధిలో 24 సాగునీటి సంఘాలు


మండపేట కాలువ

రాయవరం: సాగునీటి సంఘాల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలు చివరగా 2015 సెప్టెంబరు 25న జరిగాయి. గతంలో సాగునీటి సంఘాలకు ఎన్నిక విధానంలో కాకుండా ఎంపిక విధానంలో కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతులంతా కలసి ఎన్నికల ప్రక్రియ ద్వారా కమిటీలను ఎన్నుకోనున్నారు. అయితే పేరుకు ఎన్నికలని చెబుతున్నప్పటికీ ఏకాభిప్రాయానికే పెద్దపీట వేయనున్నారు. ఈ నెల 14న సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనుండగా, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 20న ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

నిర్వహణలో కీలక పాత్ర

వ్యవసాయ రంగంలో అతి ముఖ్యమైన మైనర్, మీడియం, మేజర్ పంట కాలువలు, చెరువుల సక్రమ నిర్వహణలో సాగునీటి సంఘాల పాత్ర కీలకం. 1997లో ప్రారంభమైన ఈ వ్యవస్థను 2004లో కొన్ని మార్పులతో పునర్ వ్యవస్థీకరించారు. అప్పటి నుంచి కొనసాగిన కమిటీలు 2013లో రద్దయ్యాయి. అనంతరం రెండేళ్ల పాటు ఎన్నికలు నిర్వహించలేదు. తిరిగి 2015లో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా, ఏకగ్రీవం చేశారు. అప్పటి ప్రభుత్వం అధికార పార్టీ వారికి పదవులు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్న విమర్శలు అప్పట్లో వచ్చాయి.

క్లస్టర్ పరిధిలో 24 సంఘాలు

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలోని రామచంద్రపురం, కె.గంగవరం, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాల్లో ఎన్నికల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. కె.గంగవరం మండలంలోని కోట, యండగండి, యర్ర పోతవరం, కె.గంగవరం, దంగేరు, కూళ్ల, మండపేట మండలంలోని ఏడిద, మండపేట, పాలతోడు, కేశవరం, రాయవరం మండలంలోని చెల్లూరు, కూర్మాపురం, పసలపూడి, రామచంద్రపురం మండలంలోని తోటపేట, వేగాయమ్మపేట, వెలంపాలెం, వెల్ల, రామచంద్రపురం, కపిలేశ్వరపురం మండలంలోని కాలేరు, అంగర, తాతపూడి, మాచర, వల్లూరు నీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 14న నిర్వహించనున్నారు. ఒక్కో నీటి సంఘం పరిధిలో 12 టెరిటోరియల్ ప్రాదేశిక నియోజకవర్గాలు ఉంటాయి.

ఏకగ్రీవానికే ప్రాధాన్యం

రైతులతో నిర్వహించే సభల్లో ఏకాభిప్రాయానికే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తొలిదశలో నీటి సంఘాల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎంపికకు అసాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 14న ఏర్పాటు చేస్తారు. ఉదయం తొమ్మిది గంటల లోపు ఓటర్లు సంబంధిత పత్రాలతో హాజరు కావాలి. అర్హత గల ఓటర్లను టీసీల వారీగా కూర్చోబెడతారు. అనంతరం ఓటర్ల ఏకాభిప్రాయంతో టీసీ సభ్యులను ఎన్నుకుంటే ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలపై అధికారులు అవగాహన కల్పించనున్నారు.

> **ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నాం**
>
> 
>
> సాగునీటి సంఘాల ఎన్నికల ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్ వారి పర్యవేక్షణలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎన్నికలు నిర్వహించనున్నాం. రహస్య ఓటింగ్ విధానంలో ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇచ్చాం.
>
> – ఐపీ శెట్టి, తహసీల్దారు, రాయవరం

రహస్య ఓటింగ్ విధానమిలా

ఏకాభిప్రాయ సాధన కుదరని పక్షంలో పోలింగ్ అవసరమైనపుడు టీసీలో ఓటర్లను లెక్కించి చీటీలు సిద్ధం చేస్తారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని, వారి సీరియల్ గుర్తుపెట్టుకునేందుకు వీలుగా వారిని వరుసల వారీగా కూర్చోబెడతారు. ఓటర్లు తమకు ఇచ్చిన చీటీలపై రహస్య ఓటింగ్ విధానంలో బాల్ పాయింట్ పెన్నుతో అభ్యర్థి క్రమసంఖ్యపై గుర్తు పెట్టి బ్యాలెట్ పెట్టెలో వేయాలి. పోలింగ్ అనంతరం ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో లెక్కించి ఫలితాలు ప్రకటించి విజేతకు ధ్రువపత్రం జారీ చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం సంబంధిత నీటి సంఘం పరిధిలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి.

నేడు చలో అమలాపురానికి తరలిరండి



మండపేట: ప్రతిపక్ష పార్టీగా రైతన్నకు అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. రైతు పక్షపాత పార్టీగా వైఎస్సార్ సీపీ అధిష్టానం ఈ మేరకు పిలుపు ఇచ్చిందని గురువారం ఆయన మీడియాతో అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకత్వం శుక్రవారం జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో మండపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ శ్రేణులు చలో అమలాపురానికి తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. అమలాపురంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

కపిలేశ్వరపురం: రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి తరలిరావాలని ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి కోరారు. ఎమ్మెల్సీ తోట ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాతల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టరేట్‌కు వినతిపత్రాన్ని అందజేయనున్నారు. వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీపీ కోరారు.

'పెండ్యాల'కు డాక్టరేట్


డాక్టరేట్‌ను అందుకుంటున్న సూర్యనారాయణ శర్మ

రామచంద్రపురం: పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిషుడు పెండ్యాల సూర్యనారాయణశర్మ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ మేరకు సూర్యనారాయణ శర్మ స్థానిక విలేకరులకు గురువారం వివరాలను తెలియజేశారు. ఈనెల 11న తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టరేట్ ప్రదానం జరిగిందని తెలిపారు. బెంగళూరు ఎస్‌వీవీ యూనివర్సిటీలో మెడికల్ ఆస్ట్రాలజీలో పీహెచ్‌డీ పూర్తి చేసిన సందర్భంగా ఈ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవ సభలో డాక్టరేట్‌తో పాటు జ్యోతిష ఆచార్య పురస్కారం కూడా అందుకున్నానన్నారు. గాయత్రి బ్రాహ్మణ సమితి ట్రస్ట్ అధ్యక్షుడు విల్లూరి కృష్ణానంద మూర్తి, తటవర్తి రాఘవరాజు, ఆరాధి శ్రీధర్, తటవర్తి శ్రీనివాస్, బంధకవి రామారావు, బులుసు శివశంకర శాస్త్రి, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు శర్మకు అభినందనలు తెలియజేశారు.

బొత్సను కలసిన చైర్‌పర్సన్ దుర్గారాణి


బొత్సను మర్యాదపూర్వకంగా కలుసుకున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

మండపేట: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో ఉన్న వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన బొత్సను చైర్‌పర్సన్ దుర్గారాణితో పాటు ఆమె భర్త పతివాడ రమణ, తండ్రి తాడి రామారావు, వైఎస్సార్ సీపీ నేత కొమ్ము రాంబాబు కలుసుకున్నారు.

పార్కును శుభ్రం చేసిన వాకర్స్


పార్కును శుభ్రం చేస్తున్న వాకర్స్

మండపేట: స్థానిక బురుగుంట చెరువు వైఎస్సార్ పార్కు ఆవరణను వాకర్స్ క్లబ్ సభ్యులు గురువారం శుభ్రం చేశారు. మున్సిపల్ ఇంజినీరింగ్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది మూడు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టిన విషయం విదితమే. వైఎస్సార్‌పార్కులో పనిచేసే కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటున్నారు. దాంతో మూడు రోజులుగా ఆ పార్కులో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. చెట్ల ఆకులు, తిని పారేసిన చిరుతిళ్ల కాగితాలతో పార్కు ఆవరణ అంతా అపరిశుభ్రంగా తయారైంది. దాంతో పార్కులో నిత్యం నడిచే వాకర్స్ క్లబ్ సభ్యులు చీపుర్లు చేత పట్టి స్వచ్ఛభారత్ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కోన సత్యనారాయణ, వాకర్స్ సీహెచ్ భాస్కరరాజు, ఉపాధ్యక్షుడు రెడ్డిరాజు, గంపల సత్యప్రసాద్, గనిశెట్టి శ్రీనివాస్, లంక సత్యనారాయణ, కోనే వీర్రాజు శ్రమదానంలో పాల్గొన్నారు.

• నేను ఎక్కడున్నానో చెప్పకోండి..


కపిలేశ్వరపురం వద్ద గోదారి గట్టుపై హెచ్చరిక బోర్డును కమ్మేసిన పాదలు

కపిలేశ్వరపురం: ప్రమాదం మనిషి జీవితాన్ని పాతాళానికి తొక్కేస్తుంది. అంతటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ముందస్తు హెచ్చరికలు పరిష్కార మార్గంగా ఉండగలుగుతాయి. అందుకే రహదారుల వెంబడి ప్రమాదకర మలుపులు ఉన్న చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు. ప్రాధాన్యం గల హెచ్చరిక బోర్డు ప్రయాణికులకు స్పష్టంగా కనిపించేలా ఉండాలి. గోదావరి గట్టుపై కపిలేశ్వరపురం వద్ద 'రహదారిపై జాగ్రత్తగా వెళ్లండి' అంటూ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును పాదలు కమ్మేశాయి. బోర్డు కనిపించని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి బోర్డు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కపిలేశ్వరపురం మండలం అధికారుల ఫోన్ నంబర్లు

దొరరాజు	సీఐ,మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రెయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్అండ్ బీ, రామచంద్రపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్అండ్‌బీ, మండపేట సబ్ డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్ఆర్ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావ	ఎండోమెంట్ అధికారి	9908792945
భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావులపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావు	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210

రైతులను మోసగించిన కూటమి ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్

రామచంద్రపురం: సూపర్ సిక్స్ హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం రైతులను మోసగించిందని ప్రభుత్వం ఏర్పాటై ఆరునెలలు పూర్తి చేసుకున్నా ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించలేకపోయిందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రైతు సమస్యలపై నేడు కలెక్టరేట్ కార్యాలయాలకు ర్యాలీ, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాలను అందించేందుకు నిర్వహించే కార్యక్రమంపై పార్టీ నేతలతో ఆయన పట్టణంలోని కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. రైతు ర్యాలీ బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం ఏడాదికి రూ.20 వేలు ఇవ్వాలని, సూపర్‌సిక్స్ హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని దళారీ వ్యవస్థను తొలగించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఆర్బీకేలను వినియోగించడం లేదని దళారుల రాజ్యంగా మారిపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఆర్బీకేల వద్దనే తేమశాతం చూసి రైతులకు మద్దతు ధర నిర్ణయం జరిగేదని, కానీ ప్రస్తుత తేమ లెక్కలతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే రైతులను ఇబ్బందులకు గురి చేయటం మానుకోవాలని హితవు పలికారు. రైతుల సమస్యలపై పోరాటం చేస్తూ నేడు నిర్వహించే రైతు ర్యాలీకి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, కౌన్సిలర్‌లు కేతా శ్రీను, పెంటపాటి శ్రీను, దుర్గారావు, కోఆప్షన్ సభ్యులు గుబ్బల గణ, మస్తాన్, పార్టీ నేతలు రెడ్డి సురేష్, గుణ్ణం సూరిబాబు, దార్ల శ్రీను, మందపల్లి చిట్టిబాబు, బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి


మండపేట మండలం వెలగతోడు సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మార్వో తేజేశ్వరరావు


నేలటూరు సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

మండపేట: భూవివాదాల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తేజేశ్వరరావు సూచించారు. మండలంలోని వెలగతోడు, మెర్నిపాడు గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ ఏడీ ఓ. రామకృష్ణ, దేవస్థానం ఈవో కామేశ్వరరావు హాజరయ్యారు. రెండు గ్రామాల్లోనూ రైతులు తమ భూసమస్యలపై రెవెన్యూ అధికారులకు అర్జీలు పెట్టుకున్నారు. వెలగతోడులో ఎనిమిది, మెర్నిపాడులో ఐదు అర్జీలు వచ్చినట్టు అధికారులకు తెలిపారు. సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ మెహెర్‌బాబా, ఆర్ఐ పి. వాసంతి, సర్వేయర్ సీహెచ్ సుజాత, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

సమస్యలకు స్వస్తి పలికేందుకే..

కపిలేశ్వరపురం: రెవెన్యూ రికార్డుల్లో సాంకేతిక సమస్యలకు స్వస్తి పలికేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ చిన్నారావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం మండలంలోని నేలటూరులో రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ కుక్కల వీరన్న అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో రెవెన్యూ రికార్డుల ప్రాధాన్యతను తహసీల్దార్ చిన్నారావు వివరించారు. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


పల్లిపాలెం రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శివకుమార్

కాజులూరు: గ్రామాల్లో రైతులు పరస్పర అంగీకారంతో వ్యవహరించినప్పుడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మండల తహసీల్దార్ ఎల్.శివకుమార్ అన్నారు. మండలంలోని పల్లిపాలెంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో తలెత్తిన భూ హెచ్చుతగ్గులను సరిచేసుకునేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను ఏర్పాటు చేసిందన్నారు. సరిహద్దు తగాదాల విషయంలో రైతులు పరస్పరం అంగీకారంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా పరిష్కరించుకోవచ్చన్నారు. స్థానికంగా పరస్పరం అంగీకారంతో పరిష్కారం కాని తగాదాలు సివిల్‌కోర్టులో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మూర్తి, స్థానిక వీఆర్వోలు జె.రాధాకృష్ణ, కాలా సత్యనారాయణ, దేవదాయ శాఖ అధికారి కొప్పుల వేణుగోపాల్, గ్రామ సర్వేయర్లు కరేడ్ల దుర్గా, శుభ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలం కార్యదర్శులు

కపిలేశ్వరపురం–1	కె.శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం–2	కె.పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర–1	ఆర్ఎంవీవీఎన్ ఈశ్వరరావు	9618861999
అంగర–2	మహమ్మద్ అలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయ్‌కుమార్	9550096513
వడ్లమూరు	పి.వెంకటేశులు	8919435971
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
అచ్యుతాపురం	జి.దేవీప్రసన్న	550124927
టేకి	కె.రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	కె.యశ్వంత్‌కుమార్	7780276777
మాచర	జి.చినబాబు	99853 84544
కోరుమిల్లి–1	ఆర్ఎస్‌వీ కామేశ్వరరావు	908852108
కోరుమిల్లి–2	కె.శంకరమూర్తి	9502121667
నాగులచెరువు	కె.యశ్వంత్‌కుమార్	7780276777
వాకతిప్ప	పి.వెంకటేశులు	8919435971
అద్దంకివారిలంక	జి.చినబాబు	9985384544

సమ్మె తాత్కాలిక వాయిదా

మండపేట: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న ఇంజినీరింగ్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు ఆ యూనియన్ ఉపాధ్యక్షుడు యాదాల తాతారావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా తామంతా సమ్మెకు దిగి విధులకు సెలవు పెట్టామన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు రాష్ట్ర యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరపడానికి ముందుకు వచ్చారన్నారు. ఈ నెల 18న రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరపనున్నట్టు తెలిసిందన్నారు. అందువల్ల తాము చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

మండపేట: పట్టణంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ శ్రీధర్ గురువారం తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరాకు నిలిపి వేస్తామన్నారు. పట్టణంలోని కృష్ణకల్యాణి నగర్, గొల్లపుంత కాలనీ, రావులపేట, పెద్ద గొల్లపుంత వీధి, మఠం వీధి, ఆలమూరు రోడ్డుతో ఇంకా వివిధ ప్రాంతాల్లో మరమ్మతు పనులు, చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందన్నారు.